# సారూప్యం



డా. సుజాతాదేవి

"మావయ్యేడి? చాలా రోజులైంది!". పెళ్ళికొడుకుతో ముచ్చట్లాడుతున్న శ్రీహరిని అడిగాడు మధు.

"రాలేదు" ముక్తసరిగా అన్నాడు శ్రీహరి.

"ఎందుకని? ఒంట్లో బావుండలేదా?" ఆత్రంగా అడిగాడు మధు. ఓసారి చిరాగ్గా మధువైపు చూసి మళ్ళా మాటల ధోరణిలో పడ్డాడు హరి.

మధు, శ్రీహరి ఒకవూరివాళ్ళే. ఉద్యోగాలూ ఒక వూళ్ళోనే వచ్చాయి. చిన్నతనమంతా పక్కపక్క ఇళ్ళల్లోనే పెరిగినా వాళ్ళమధ్యమాత్రం తప్పనిసరి పలకరింపులూ, పిలుపులూ తప్ప స్నేహం చిగురించనే లేదు. ఆ తప్పనిసరి పిలుపులైనా మధుకీ శ్రీహరి తండ్రి నాగభూషణానికి వున్న అనుబంధం వల్లనే.

పెళ్ళి జరుగుతుండగా వచ్చాడు మధు. వచ్చిందగ్గర్నుంచీ వెతుకుతూనే వున్నాడు. ఆ జనంలో నాగభూషణంగారు ఏమూలనైనా కనబడతారేమోనని. శ్రీహరి భార్యా, పిల్లలు మాత్రం వచ్చారు. పెళ్ళివాళ్ళు వాళకు బాగా దగ్గరివాళ్ళే. ఎందుకు పెళ్ళికి రాలేదో! ఒకవేళ ఒంట్లో బావుండలేదేమో! అనుకున్నాడు. చివరకు వీలుచూసుకుని అడిగితే సరిగా సమాధానమే చెప్పలేదు శ్రీహరి. అది అలవాటైన ధోరణే కనుక చిన్నబుచ్చుకోలేదు మధు. 'భోజనాలయ్యాక ఓసారి వెళ్ళి చూడాలి. మళ్ళీ ఆమూలనుంచి ఈ మూలకు రావడం ఎప్పుడు పడుతుందో!' అనుకున్నాడు.

"ఏంరా... నాన్నేడీ?"

భోంచేస్తున్న శ్రీహరి దగ్గర కొచ్చి అడిగాడాయన.

"రాలేదు పెదనాన్నా..."

"ఎందుకు రాలేదురా? నువ్వు తీసుకు రాలేదు కాబోలు...అవునా?" కర్ర ఊతతో నిటారుగా నిలబడుతూ అడిగాడాయన మళ్ళీ.

"ఆ... ... కళ్ళు సరిగా కనబడవు. ఆరోగ్యమూ అంతంత మాత్రంగానే వుంది. రాత్రిపూట ఏం వస్తాళ్ళే అని......" మాట పూర్తిచేయకుండా అప్పడం తుంచి నోట్లో పెట్టుకున్నాడు శ్రీహరి.

"నా కళ్ళు కనబడుతున్నాయ్రా ... ఇంక మా ఆరోగ్యాలింతే. వచ్చే వయసా! పోయే వయసా! నన్నూ వద్దన్నాడ్రా మీ పెద్దన్న. ఇదిగో! నడుంకూడా సరిగా లేవడంలేదు. నా కర్రుంది చేమన్నా! అంతగా కనబడకపోతే ఏ మనవడైనా కాస్త చేయి పట్టుకుంటాడనొచ్చేశా..."

"ఆయనలా రాగల స్వాతంత్ర్యం మాష్టారికెక్కడుంది?" అనుకున్నాడు ఆ దగ్గరలోనే కూర్చుని భోంచేస్తున్నమధు.

"ఇంతకూ మీనాన్నబాగున్నాడంట్రా?"

అప్పుడే పులుసు కలిపి నోట్లోపెట్టుకున్న శ్రీహరి తల నిలువుగా ఊపాడు.

"చాలాకాలైంది చూసి. ఎప్పుడో వచ్చాన్రా...... ఆ...... మీనాన్న ఒంగోలు హైస్కూల్లో హెడ్మాస్టర్గా చేస్తున్నప్పుడు ఏగా పెద్దమ్మ మేనల్లుడు యాక్సి

దం బ్బ్రాత పరికరింపులకొచ్చాం. ఆ ఏదో రి శ్రీరయ్యాప్పేను. అయిపోయింది" గుర్తు తెచ్చుకుంటూ అన్నాడాయన. తల పంకించి ఊరుకున్నాడు శ్రీహరి. నివరో కుర్రాడు ఓ స్టూలు తెచ్చి శ్రీహరి ప్రక్కగా వేసి "కూర్చో తాతయ్యా!" అన్నాడు.

"మంచివాడివి. నీవరబ్బాయివిరా నువ్వు?" అంటూ కూర్చున్నాడాయన.

"అన్నం ... మొన్న వచ్చినప్పుడు నువ్వు ఢిల్లీ ఏదో ట్రైనింగుకెళ్ళావ్ కదూ! ఆ తర్వాతేగా నీకు ప్రమోషనొచ్చింది?"

"ఆ... మరే... పెద్దమ్మ బావుందా? పచి ఉందా? సుందరమన్నయ్య కొడుకేం చదువుతున్నాడు?"

అన్నంలో పెరుగు కలుపుకుంటూ మాట మార్చాడు శ్రీహరి.

"ఆ...... వాడా ... ... టెంతులో పడ్డాడొకసారి. ఇంకెప్పుడు పడిలేస్తాడో చూడాలి. అయినా ఇప్పుడు మాష్టర్లకు సరిగ్గా చిత్తశుద్ధి ఉండటంలేదురా ...... మీ నాన్న చెప్పేవాడంటే ..." అయనాలో చనస్తూ ఆగిపోయాడు.

"కుర్రాళ్ళల్లో మాత్రం పూర్వమున్న భయభక్తులుంటున్నాయా?" అన్నాడు పక్కనే కూర్చున్న మరొకాయన.

"నేనొచ్చినప్పుడు మీ నాన్న మహా ఇబ్బందిలో ఉన్నాడు ... నువ్వేమో ఢిల్లీ వెళ్ళావ్ - మీ ఆవిడ రెండో పురుడు పోసుకుంటున్నప్పుడే. మీ పెద్దాడికి కూడా సుస్తీగానే ఉంది. రాత్రి పదిన్నరదాకా వరకూ స్కూల్లో చెప్పేవాడు ఏదో హిందీస్కూల్లో వాయిదావేసుకొచ్చాడు. అర్ధరాత్రి వరకూ ఆ పని చేసేవాడు. ఆ పద్ధెనిమిది ... మొక్కుబడి అదిగో ఇదిగో అని డబ్బు ఇవ్వలేదంట. ఆరోజే మీ నాన్న నేనూ వెళ్ళి ఆ అమ్మ మెళ్ళో గొలుసమ్ముకొచ్చాం. మీ ఆవిడ అపరేషను-ఖర్చులకని"

"చేయి కడుక్కోనా......"

తింటున్న పెరుగన్నం ఒదిలేసి లేచాడు శ్రీహరి.

పిల్లలు అదికావాలి ఇదికావాలి అని ఓ పక్కకు తోస్తున్నారు. వీరబల్ల ముఖంతో పప్పుఅన్నం పళ్ళెంతో కదుపుతూ కూర్చుండిపోయింది శ్రీహరి భార్య లత.

"ఈ ముసలాళ్ళకెప్పుడేం మాట్లాడాలో తెలీదు"

మధు ప్రక్కన కూర్చుని అంతా వింటున్న ఒక యువకుడన్నాడు.

తలపంకించి చిన్నగా నవ్వి చేయి కడుక్కోడానికి లేచాడు మధు

* * *

శ్రీహరితోపాటు వచ్చిన మధుని చూసి సంబరపడ్డాడు నాగభూషణం.

"ఏంరా... అసలు కనిపించడమే లేదు. కూర్చో. ఇంత రాత్రప్పుడొచ్చి ఎప్పుడెళ్తావు మనిషి?" అన్నాడు.

"ఎక్కడ మావయ్యా... ... విమలను కూడా తీసుకురావాలనే అనుకుంటున్నా. కుదరడంలేదు. ఇవాళ పెళ్ళికి నువ్వు తప్పకుండా వస్తావనే అనుకున్నా. మీకు దగ్గర వాళ్ళేగదా?"

"ఆ...అబ్బాయి-పిల్లా బావున్నారుగా... పిలకరెవరొచ్చారు. మా బ్బాయి వచ్చాడా? ఇక్కడకొస్తానన్నాడా?" ఆత్రంగా అడిగాడు.

తనకు తెలిసినంతవరకూ చెప్పాడు మధు.

ఇద్దరో, ముగ్గురో వింతో ఆసక్తిగా ఆ(తడను) అడిగినా శ్రీహరి సరిగా చెప్పకుండా దాటవేశాడనే విషయంమాత్రం చెప్పలేదు.

"అన్నమెందుకు తినలేదు?"

విసురుగా గదిలోకొచ్చి అడిగింది లత.

"తిందామనుకుంటుండగానే కరెంటు పోయింది. గంటగ్గానీ రాలేదు. ఇదెటూ మీతోచ్చే ఉంది కదా! ఇంతలో తొందరెందుకులే అనుకొన్నాం. కాస్త తెచ్చి పెట్టమ్మా..." అన్నాడు.

అనాసనంగా చూస్తూ ఒక్కడి ... వెళ్ళిపోయింది లత.

"పిండివంటలేం చేశార్రా?" ఆసక్తిగా అడిగాడు నాగభూషణం.

"చక్రపొంగలి, పులిహోరా"

"చక్రపొంగలి తిని చాలారోజులైందిరా! మీ అత్తయ్యుండగా ఏ పండగొచ్చినా అదే చేసేది"

"అవును. అత్తయ్య చాలా బాగా చేసేది" అన్నాడు మధు.

లత వచ్చింది. విసురుగా స్టూలు లాగి అన్నం పళ్ళెం పెట్టి వెళ్ళింది.


"చక్రపొంగల్లో పప్పుకూర్రమ... నాకు సయించదురా. యాలుకపొడి మరి కాస్త వెయ్యాలి. ... ... ... వెంకట్రామయ్య డబ్బు ... ... రావి...... ... ... ... పిల కొడుకా, ..."

"ఏం. మిమ్మల్నికాలక్షేపం ... అంటూ మంచినీళ్ళగ్లాసు ... వచ్చిన లత మండిపడింది.

"మన కూటి ...?" అన్నాడు నాగభూషణం. ... అన్నం ... పెరుగు కమ్ముకొస్తుంది.

"ఇప్పుడు వద్దుందుకమ్మా. ఆకలేదు. కాస్త ... తీసుకురామ్మా" అన్నాడు నాగభూషణం.

"లేదు. ఆకలవ్వదు పెండలాడే తినా ... ? పప్పు పలుగురిలో కనిపించాలని ...?"



జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ. తలభారం, గొంతు నొప్పి. గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

# సారూప్యం

"కాస్త పచ్చడేమైనా వెయ్యమ్మా..."

"ఒట్టి పచ్చడితో తినడమెందుకు? రేపు విరోచనాలు పట్టుకుంటే కోడలు పచ్చి పచ్చడి పెట్టిందని నన్నాడిపోసుకోవడానికా? మజ్జిగ వేసుకోండి"

"రాత్రిపూట మజ్జిగ పడటంలేదమ్మా"

"ఎప్పుడైనా మజ్జిగ లేకపోతే మజ్జిగ లేదా? అంటారు" అత విసుక్కుంటూ వెళ్ళింది.

"ఏమిటి నాన్నా? ఒక్కపూట సర్దుకోవడానికింత గొడవ? రోజూ శుభ్రంగా వండి పెట్టడంలేదా? ఇవాళ తలంటో లేదు కనుక......"

మాధుసూదుడు ఇలా జరగడం శ్రీహరికి చిరాగ్గా వుంది.

"సరేలె...... రండి. ఎంత చూస్తే ఏముంది?"

అత మజ్జిగపోసి ఉప్పువేసి వెళ్ళిపోయింది.

ముఖం చిట్లించుకుని శ్రీహరి వెళ్ళిపోయాడు. కోడలు పచ్చడేమైనా పెడుతుందేమోనని కాసేపు చూసి అన్నం కలుపుకున్నాడు నాగభూషణం.

"రాత్రిపూట మజ్జిగన్నం తింటే మాటి మాటికి బయటి కెళ్ళాల్సొస్తాందిరా. మెలకువ వచ్చిందంటే ఓ పట్టాన నిద్రపట్టి చావదు. కళ్ళు పొడారిపోతే. ఎప్పుడెప్పుడో సంగతులు జ్ఞాపకమొస్తాయి. కళ్ళుమూసుకు పడుకుంటే అదంతా కలేమో అనిపిస్తుంది. ఆ పక్క మీ అత్తయ్య ఉందేమో అనిపిస్తుంది. ఆ పక్కగదిలో ఎక్కడో శ్రీహరీ, లతా మీరంతా పడుక్కుంటున్నారేమో అనిపిస్తుంది. మళ్ళా ఒకసారి కళ్ళుతెరచి అటు నుంచిటు తిరిగితే శ్రీహరి ఇల్లూ వాడి భార్యా పిల్లలూ, వ్యర్థ ప్రాణిలా నేనూ. ఆ జరిగిన రోజులు నిజమేనా? ఆ బ్రతికిన బతుకు నాదేనా? అనిపిస్తుంది. ఆ కుక్కపిల్ల ఇంటికి కాపలా. పూలమొక్క వాకిలికి అందం. కాని నేనేమిటో కాలు విరిగిన కుర్చీలా..."

"ఏమిటి నాన్నయ్యా... మీరు మరీనూ. శ్రీహరి ఇంతవాడయ్యాడంటే అది మీ చలవేగా. అంత అందమైన పూలు పూచే తీగకు వేళ్ళు భూమిలోనేగా ఉండేది. ఇప్పుడు మీరు విశ్రాంతి తీసుకునే

# చరితార్థత

అర్థరాత్రి జాతిలోన అనంత చేతన ఆవరించె
దివ్వెవలె వెలిగింది; కాంతిరవ్వ విరిసింది.
జాతినంత జాగృతపరచు మహోజ్జ్వల దీపకళికయింది.
చీకటి దొంగల వెదికే ప్రతినేతికి కరదీపికయింది.
దీపకాంతి మహోన్నత సమన్వితం; ఆసేతు హిమాద్రి ప్రసారితం
ఎవరిదగ్నేను వెలిగించినా, ఎవరి నవ్వుల రవ్వను రువ్వినా
మహోన్నతం భరతజాతి ప్రగతికొరకు, మంచి పెంచి పంచుదాం
ఆ దివ్వెకు, ఈ రవ్వకు నందనవని రూపొందగ చరితార్థత నందిద్దాం.

— "సుచంద్ర"

నయుసేకాని కష్టపడేవాడుకాదు. మా జీవితాలకొకర్థం కల్పించిన మీరలా నిరర్థకంగా బతుకుతున్నానని అనుకోకండి."

ఆ గొంతులో చమరింపు నాగభూషణాన్ని కదిలించింది. ఆప్యాయంగా మధువైపు చూసి తల పంకిస్తూ నెమ్మదిగా ఒక్కొక్క ముద్ద నోట్లో పెట్టుకుంటున్నాడు. కాస్త అన్నమూ మజ్జిగా ఉండగానే చెయ్యి కడుక్కొనివచ్చి మంచం క్రిందకు తోసి చెయ్యి తుడుచుకుంటూ, "అమ్మెలా వుందిరా?" అన్నాడు.

"బాగానే ఉంది మామయ్యా" అన్నాడు మధు. విమలా, తల్లి తరుచు ఏదో గొడవ పడటం, విమల విసుక్కోవడం, తల్లి సణుక్కోవడం గుర్తొచ్చి మధు ముఖం అప్రసన్నంగా అయింది.

"రామా, కృష్ణా అంటూ కూర్చోమంటే వినదు. అన్నీ తనమీదే వేసుకుంటుంది. ఒద్దంటే కోపం. దుఃఖం." తనలో తనేమనుకుంటున్నట్లు నెమ్మదిగా అన్నాడు మధు. తల ఊపుతూ విషాదంగా నవ్వాడు నాగభూషణం. అదే నవ్వుతో మధువైపు చూసి ఏదో చెప్పబోయి ఒకసారి దీర్ఘంగా నిశ్వసించి ఆగిపోయాడు.

ఆ చూపులో, తలవూపులో, ఆ నవ్వులో, నిశ్వాసంలో ఆయన చెప్పబోయినదేమిటో, మానివేసిందెందుకో అర్థమైనట్లే అయింది మధుకు. అడగని ప్రశ్నలేవో చికాకు పెడుతుంటే, "చాలా రాత్రయింది. ఇంక పడుకో మామయ్యా" అని లేచాడు మధు.

"అమ్మనోసారి పంపించు" అన్నాడు నాగభూషణం.

"పంపిస్తాలే..." అంటూ గడప దాటాడు మధు.

* * *

"అమ్మ పడుక్కుందా?"

"పడుకునే ఉంటుంది. ఏం? లేపమంటారా?"

మామూలుగా చెప్పినట్లు ఉన్నా ఆ స్వరంలో వాడి మధు కర్థమవకపోలేదు.

"ఏంలేదు. పడుకోనీ..." అన్నాడు.

బట్టలు మార్చుకొని ముఖం, కాళ్ళు కడుక్కొని వస్తూ వంట గదివైపు తొంగి చూశాడు. తల్లి మెలకువగానే ఉందనిపించింది.

ఒకడుగు అటు వేయబోయాడు.

గిన్నెలో ఉంచి మూతపెట్టి ఉంచిన మల్లెపూలు తలలో పెట్టుకుంటూ అటు వచ్చిన విమల—

"రేపు మాట్లాడకూడదా? అంత అర్జంటా?" అసహనంగా అంది.

"ఆ... అర్జంటేముందిలే" అంటూ విమల వెనకే వెళ్ళాడు మధు.

"అమ్మ మెలకువగానే ఉండి ఉంటుందని పెళ్ళికెవరెవరొచ్చారో, వాళ్ళ విశేషాలేమిటో తను చెబుతాడని చూస్తూంటుంది..."

ఆలోచిస్తూ కళ్ళమీద చెయ్యి వేసుకుని పడుకున్న మధుపక్కన కూర్చుంటూ—

"ఏం? అలా పడుకున్నారే? అమ్మగారితోనేగాని నాతో చెప్పడానికేం లేదా?" అంది విమల.

"ముందు లైటు తీసెయ్. తలనొప్పిగా ఉంది" అన్నాడు మధు.

అతనికెందుకో నాగభూషణం మామయ్య ఏదో చెప్పబోయి నవ్వడం గుర్తొచ్చింది. ఆ చూపూ, తలవూపూ గుర్తొచ్చింది.

## ఒలింపిక్ సైకిల్ పోటీ హెలికాప్టర్ పై నుండి టి.వి. ప్రసారం

మాస్కోలో, జులై 22న ఒలింపిక్ రోడ్డు టీము 100 కిలోమీటర్ల సైకిల్ పోటీలు ప్రారంభం కావడానికి ఒకటిన్నర గంట ముందుగా రెండు వైట్‌స్వాన్ కె. ఎ-26 హెలికాప్టర్లు మాస్కోకు 23 కిలోమీటర్ల దూరంగల మాస్కో–మిన్‌స్క్ రహదారి ప్రక్కనేవున్న పొలంలో దిగాయి. ఎగిరే హెలికాప్టర్ల నుండి సైకిల్ పోటీలను టెలికాస్ట్ చేయడం ఒలింపిక్ క్రీడల చరిత్రలోనే మొదటి పర్యాయం.

దీనికోసం హెలికాప్టర్ "పొట్ట" క్రింద టి. వి. కెమెరాను అమర్చారు. పైలెట్ ప్రక్కసీట్లో టి. వి. కెమెరామన్ కూర్చున్నాడు. మానిటరింగ్ యంత్రం, కెమెరా కంట్రోలు యంత్రాలు కెమెరామన్ ముందు పానెల్ పై అమర్చబడ్డాయి. మామూలుగా ఆదీ, అంతం తప్ప ప్రేక్షకులకు సరిగా కనిపించని ఈ పోటీలను హెలికాప్టర్ టెలికాస్ట్ ఫలితంగా ప్రేక్షకులు సవివరంగా చూసే అవకాశం కలిగింది. హెలికాప్టర్ టెలికాస్ట్ ఫలితంగా ప్రపంచంలోని నలుమూలలకూ ఈ పోటీలను ప్రసారం చేయడానికి వీలు కలిగింది.